# అపొస్తలుల కార్యములలోని సువార్తీకరణ అధ్యయమునకు ఉపోద్ఘాతము

## (Introduction to a Study of Evangelism in Acts)

లూకా రచించిన ఈ గ్రంథాన్ని అపొస్తలుల కార్యములు అని అంటున్నాము. లూకా సువార్తలో బాప్తిస్మమిచ్చు యోహానుతో ఇది ప్రారంభం కలిగియుండెను (లూకా 1:17). ఇశ్రాయేలీయులు మెస్సీయా (హెబ్రీ భాష) కొరకు లేక క్రీస్తు (గ్రీకు భాష) కొరకు ఎదురుచూస్తున్నారు. వాగ్దానం చేయబడిన ఆ వ్యక్తి యోహాను అని వారు తలంచారు. అయితే ఇశ్రాయేలు మరియు క్రీస్తు కొరకైన దేవుని యొక్క తక్షణమైన కార్యమును యోహాను వారికి తెలియజెప్పుట ద్వారా వారిని సరిచేసాడు.

> *యోహాను-నేను నీళ్లలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నాకంటె శక్తిమంతు డొకడు వచ్చుచున్నాడు; ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను పాత్రుడను కాను; ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును; ఆయన చేట ఆయన చేతిలోనున్నది; ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రముచేసి, తన కొట్టులో గోధుమలు పోసి, ఆరని అగ్నితో పొట్టు కాల్చివేయునని అందరితో చెప్పెను.* *లూకా 3:16-18*

క్రీస్తు, దేవుని రాజ్యాన్ని ఇశ్రాయేలుకు బోధించటం ప్రారంభించక ముందు దేవుడు జరిగించిన సంగతులు క్రింద ఉన్నాయి (లూకా 4:43). రాజ్యమును అంగీ కరించువారు "గోధుమలై" యుంటారు. దేవుని రాజ్యమును యేసు తన బోధలో ఉపయోగించడం కోసం పాత నిబంధన దేవుని చేత సిద్ధపరచినట్లుగా ఈ అపొస్తలుల కార్యముల గ్రంథం సూచిస్తుంది.

1. యేసుక్రీస్తు పాత నిబంధన యొక్క అభిషిక్తుడు. ఆదాము క్రీస్తునకు గుర్తు లేదా చిహ్నమై యుండెను (రోమా 5:14). నమ్మిన ఇశ్రాయేలీయులకు మరియు ఆ తరువాత ఆత్మీయ ఇశ్రాయేలైన సంఘానికి యేసు పాత నిబంధనను గూర్చిన భావమును తెలియజేసాడు (రోమా 15:4; 1 కొరింథీ. 10:11).
2. పాత నిబంధన నజరేయుడైన యేసు పాత్రను గుర్తించెను. అపొ. కార్య. 3:17-26 చూడండి.
   - ఎ. అబ్రాహాముతో దేవుడు చేసిన నిత్య నిబంధన ఆయన ద్వారా నెరవేర్చబడుతూ ఉంది. ఆది. 12:1-3; 17:19.
   - బి. మోషే వంటి ప్రవక్త — ద్వితీయోప. 18:15-19.
   - సి. దావీదు కుమారుడు. — 2 సమూ.7:16.
   - డి. దేవుని సేవకుడు. — యెషయా 42:1 నుండి.
   - ఇ. శ్రమనొందిన నీతిమంతుడు. — కీర్తన 22:1 నుండి.
   - ఎఫ్. కొట్టబడిన కాపరి. — జెకర్యా 13:7.
   - జి. దేవుడు అన్నిటిని ఆయన ద్వారా సృజించాడు. ఈయనలో జీవమున్నది. — యోహాను 1:1-12.

యేసు యొక్క దేశ సంచార చరిత్ర మరియు శరీరధారియైన ఆయన యొక్క గుర్తించదగు గుణాలను మనం గ్రహించేలా సహాయం చేయటానికి లూకా తన సువార్త ముగింపులో యేసును గూర్చి ప్రస్తావించాడు (24:44). "మోషే ధర్మ శాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలె నని..."లూకా వ్రాసిన దానిప్రకారం, ఈ నెరవేర్పుగల లేఖనం యొక్క దేవుని ప్రాముఖ్య మైన చర్య యేసు జన్మించక ముందే ప్రక్రియలో ఉండెను. కన్యక గర్భం ద్వారా లోకంలోనికి క్రీస్తును తెచ్చుటకు పరిశుద్ధాత్మ మూలంగా దేవుడు మరియను నింపాడు. వారు ఆయనను యేసు అని పిలిచారు. యేసు రాజ్యమును ప్రకటించుట ప్రారం భించక మునుపు దేవుడు ఆయన భౌతిక ఎదుగుదల కొరకు సమయాన్ని అనుమతించాడు. ఈ 30-సంవత్సరాల కాలములో ప్రధానయాజకునిగా తన పాత్ర కొరకు యేసు తర్ఫీదులో ఉండెను (లూకా 3:23; హెబ్రీ. 2:17,18; 5:7-10).

## పాఠము

పరిశుద్ధాత్మ తోడ్పాటులో దేవుని చిత్తమును జరిగించుట అప్పుడు, ఇప్పుడు క్రీస్తు పనియై ఉండెను. దేవుని రాజ్యమును ప్రకటించుట చేత ఇశ్రాయేలు యొక్క తప్పిపోయిన గొర్రెలను యేసు దేవుని యొద్దకు పిలిచాడు (లూకా 3:21-23; 4:43). నజరేయుడైన యేసు, తన స్వంత పట్టణములో ఉన్న సమాజమందిరములో యెషయా 61:1,2 చదివి తానే క్రీస్తునని వెల్లడి చేసాడు. ఈ లేఖనము యేసు తన పరిచర్య నిమిత్తమైన పరిచర్య ప్రకటనను కలిగియున్నది.

> *ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు.* *లూకా 4:18,19*

"పరిచర్య ప్రకటన" (mission statement) కొరకైన బైబిలు పదజాలం "నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగి వచ్చితిని." యోహాను 6:38 అని యేసు చెప్పిన మాటను బట్టి చక్కగా అర్థం చేసుకోబడుతుంది. దేవుని చిత్తము మరియు దేవుని రాజ్యము అనునవి యేసు మాదిరి ప్రార్థనలో పర్యాయపద వరుసలైఉన్నాయి (మత్తయి 6:10).

బాప్తిస్మమిచ్చు యోహాను సర్వోన్నతుని ప్రవక్తయైయుండెను (లూకా 1:76). జెకర్యా నోటి ద్వారా పరిశుద్ధాత్మ ఇలా ప్రవచించెను, **"అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానము ననుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై** ఏలియా యొక్క ఆత్మయు శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును..." లూకా 1:17. ఇశ్రాయేలీయులు దేవుని రాజ్యమును పొందుటకు తమ్మును తాము సిద్ధపరచుకోవడానికి ఈ మూడు విషయాల నిమిత్తం వారు పశ్చాత్తాపపడవలసియున్నది. వారి మారుమనస్సు వారి ప్రవర్తనలో కనుపరచబడును. ఈ అంత్యకాల దినములలో తన ప్రజలు ఫలించుట కొరకైన దేవుని వాంఛను యోహాను వర్తమానం నొక్కి వక్కాణించెను. మనకున్న అవకాశములు ఏమిటంటే -దేవుని కొరకు ఫలించేవారమైయుండాలి లేదా యేసు పట్టుకొన్న గొడ్డలి కొరకు సిద్ధపడాలి.

ఎ. "ఇప్పుడే గొడ్డలి చెట్ల వేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడునని చెప్పెను." లూకా 3:9

బి. "మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి." లూకా 3:8

సి. ఇతరుల భౌతిక అవసరతలను తీర్చడానికి నీకున్న వాటిని పంచుకో (లూకా 3:11).

డి. న్యాయమైన రీతిలో నీ అధికారమును ఉపయోగించు (లూకా 3:13).

ఇ. మీ జీతముతో తృప్తి పొందియుండుడి (లూకా 3:14).

యేసు భూమి మీద చేసిన సువార్తీకరణ ప్రయత్నాలు ప్రత్యేకంగా పాలస్తీనాలో ఉన్న యూదుల కోసమైయుండినవి. వారు దేవునిరాజ్యము కొరకు ఫలించే వారైయుండ లేదు గనుక వారు మారుమనస్సు పొందవలసియున్నది (లూకా 13:3-8; మత్తయి 21:43). భూమి మీద యేసు తన పరిచర్య ముగింపు సమయంలో, "నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" అని ఆయన చెప్పినప్పుడు మనస్సులో ప్రపంచమంతటిని కలిగియుండవచ్చు (లూకా 19:10). జక్కయ్య యింటికి అప్పుడే వచ్చిన రక్షణకు సంబంధించిన సందర్భంలో ఈ మాట చెప్పబడింది. అతడు పశ్చాత్తాపపడిన ఐశ్వర్యవంతుడైన యూదా సుంకపు గుత్తదారుడు; అయిననూ, కొన్ని నెలల తర్వాత యేసు తన పరిచర్య బృందానికి చివరిగా సూచనలను ఇస్తున్నప్పుడు అన్యులైన మనల్ని తన మనస్సులో ఖచ్చితంగా కలిగియున్నాడు. అపొ.కార్య. 1:8; 11:18 చూడండి.

క్రీస్తు ఇప్పుడు క్రైస్తవుల ప్రభువైయున్నాడు (అపొ. కార్య. 2:36). ఆయన మన అధిపతి మరియు మన రక్షకుడు (అపొ.కార్య. 5:31). మన అపొస్తలుల కార్యముల అధ్యయనములో ఆయన ప్రణాళికలను అనుసరించుట చేత "వెదకి రక్షించే" ఈ పరిచర్యలో యేసుతో కలుద్దాం. అపొస్తలుల కార్యములలో ఉన్న పరిచర్య దేవుని కుడి పార్శ్వమున ఉన్న యేసు నాయకత్వములో పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలుల చేత ముందుకు సాగింది (అపొ. కార్య. 1:9,24; 7:56). చివరిగా సంఘము మరియు ఆత్మవరములు పొందిన ఇతరులు అపొస్తలులతో సహకరించినారు (అపొ. కార్య. 4:31; 8:4). **యేసు కట్టిన సంఘము చేత యేసు పరిచర్య నేడు కొనసాగబడుతుంది** (మత్తయి 16:18). చాలా మంది క్రైస్తవులు ఈ ప్రకటనను గూర్చి "ఆమేన్" అని అను చుండగా, "గొప్ప ఆజ్ఞ" అని తరచూ చెప్పబడుతున్న దానికి మన జీవితాలు ఎలా సంబంధించినవై యుంటాయో గ్రహిద్దాం. అపొస్తలులకు యేసు ఇచ్చిన ఆజ్ఞలో సంఘము ఎలా కలుపబడియున్నదో దయచేసి గమనించండి:

> *క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది.* లూకా 24:46,47

> *మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును.* మార్కు 16:15,16

> *అయితే యేసు వారి యొద్దకు వచ్చి-పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.* మత్తయి 28:18-20

**తన (యేసు) కొట్టులో గోధుమలు పోయబడగలుగునట్లుగా "కళ్లమునుబాగుగా శుభ్రము" చేయు నిమిత్తం యేసు ఏమి బోధించాడు?**

**1. మారుమనస్సు మరియు పాప క్షమాపణ.**

విశ్వాసంతో నింపబడి మారుమనస్సు పొందిన పాపులు మన ప్రభువైన యేసు నుండి పరిశుద్ధాత్మ అనుగ్రహించు ఉపదేశ క్రమమునకు "హృదయ పూర్వకముగా విధేయులైనప్పుడు" బాప్తిస్మమునందు పాపముల క్షమాపణ జరుగుతుంది (యోహాను 16:12-15; 1 కొరింథీ.12:12,14; రోమా 6:3,4). బాప్తిస్మమిచ్చు యోహాను ఇలా అన్నాడు, "మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి" (లూకా 3:8). యోహాను చెప్పిన మారుమనస్సు యొక్క నిర్వచనమును అపొస్తలుడైన పౌలు మన కోసం వ్యాఖ్యానించాడు.

> *మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింప కుడి, అయితే మృతులలో నుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతిసాధనములుగా దేవునికి అప్పగించుడి.* రోమా 6:13

పాపులు బాప్తిస్మపు నీళ్లలోనికి వెళ్లడానికి నిర్ణయించుకోక మునుపే తమ శరీరములను వ్యర్థముగా ఉపయోగించినందుకై తప్పక పశ్చాత్తాపపడాలి లేదా మారువ ఎనస్సు పొందాలి (1 పేతురు 3:18-22). బాప్తిస్మమునందు యేసుతో మృతి చెందు కృపకు ముందు ఈ మారుమనస్సు ఖచ్చితంగా జరగాలి (అపొ. కార్య. 22:16; రోమా 6:3,4).

2. **శుభవార్త.**

*యేసు "నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింపవలెను; ఇందునిమిత్తమే నేను పంపబడితినని వారితో చెప్పెను"* *లూకా 4:43*

*అప్పటినుండి యేసు -పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను.* *మత్తయి 4:17*

3. **యేసు భూమి మీదనుండినప్పుడు ఆజ్ఞాపించిన సమస్తమును అపొస్తలులు మరియు ఆత్మతో నింపబడిన ఇతర ప్రజలు ప్రకటించారు. అపొస్తలుడైన పౌలు మనకు మాదిరియైయున్నాడు.**

*మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు బోధించుచు, దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచవలెనని, యూదులకును గ్రీసు దేశస్థులకును ఏలాగు సాక్ష్యమిచ్చుచుంటినో యిదంతయు మీకు తెలియును.* *అపొ. కార్య. 20:20,21*

*ఇదిగో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించు చుంటిని; మీలో ఎవరును ఇక మీదట నా ముఖము చూడరని నాకిప్పుడు తెలియును.* *అపొ. కార్య. 20:25*

దేవుని కుమారుడు శరీరధారియై, రాజ్యమును ప్రకటించి రాజ్యము యొక్క జీవితమును ప్రత్యక్షపరచెను మరియు సంఘమును సంపాదించుటకు తన రక్తమును అర్పించెను (అపొ. కార్య. 20:21, 25-28). మనం "సర్వోన్నతుని కుమారులై" యుండు నట్లు సృష్టింపబడినట్లుగా ఆ విధంగా మానవాళి మారగలుగునట్లు ఆయన వచ్చెను (లూకా 6:35-36). క్రీస్తు సంఘమైన క్రీస్తు శరీరమునందు ప్రతి క్రైస్తవుడు తప్పక పనిచేయాలి (రోమా 12:4-8, 16:16; ఎఫెసీ. 1:22,23). ప్రతి క్రీస్తు సంఘము గొప్ప ఆజ్ఞను అంగీకరిస్తుంది (మత్తయి 28:20).

అపొస్తలుల కార్యములలో **దేవుని చిత్తం చేయుట** అనే యేసు పరిచర్యతో కలవడానికి ముందుగా రెండు ఆలోచనలను చెప్పాలనుకొంటున్నాము. మొదటిగా, సువార్తలలో యేసు ఆచరించిన నాయకత్వపు విధానాన్ని పరిగణిద్దాం. నేడు సంఘంలో ఉన్న నాయకులకు అది ఒక మాదిరి. లూకా తన సువార్తలో నాయకత్వాన్ని గూర్చిన రెండు సాధారణ మనస్తత్వాలను బయటపెడుతున్నాడు. అవి ఏమిటంటే, "తువాలు మరియు పళ్లెము," "ముఖ్యపీఠం." అన్ని సమయాల్లోను మరియు ఇప్పటికిని యోహాను 13:1-8 ఆధారంగా యేసు కలిగియున్న నాయకత్వం వీటిలోనిదే. ఇది "తువాలు మరియు పళ్లెము" మనస్తత్వంగా గుర్తించబడింది. సాధారణంగా ఇది తల్లిదండ్రులు ఇంటిలో తమ పిల్లలను నడిపించటానికి ఎన్నుకునే మాదిరి వంటిది.

అపొస్తలుల కార్యములలో పరిచర్య నాయకుల కోసం యేసు తన మనసులో ఈ విధమైన నాయకత్వాన్నే కలిగియుండెను. వాస్తవంగా, బైబిల్‌లో ఇది మాత్రమే అంగీకరించబడగల న్యాయకత్వపు మాదిరి (ఫిలిప్పీ. 2:5-11). జెబెదయి కుమారులతో యేసు చెప్పిన దానిని బట్టి "తువాలు మరియు పళ్లెము" అనే నాయకత్వపు విధానం గ్రహించ బడగలుగుతుంది, "మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను." మార్కు 10:45

యాకోబు మరియు యోహాను ఇతర నాయకత్వపు విధానాలను తమ మనస్సులో కలిగియున్నారు. యేసు ప్రక్కనే కూర్చుండు స్థలం -నడిపించటానికి అధికారాన్ని, శక్తిని ఇస్తుందని వారు తలంచారు. అయితే వారు కోరుకున్న కూర్చుండు స్థలమునకు దారి శ్రమపడుచున్న సేవకుని మార్గమైయుండాలని యేసు వారితో అన్నాడు. యేసు వారినిలా అడిగెను, "నేను త్రాగుచున్న గిన్నెలోనిది త్రాగుటయైనను, నేను పొందుచున్న బాప్తిస్మము పొందుటయైనను మీ చేత అగునా?" మార్కు 10:38. అయితే వారు చేయగలమనిరి మరియు తర్వాత యేసు వారి కొరకు మాదిరిగా ఉంచిన నాయకత్వపు విధానాన్ని స్వీకరించారు. యాకోబు కత్తి చేత హతమయ్యాడు మరియు అతని సహోదరుడు పత్మసు ద్వీపములో ఖైదీగా చెరసాలలో పెట్టబడ్డాడు (అపొ. కార్య. 12:2; ప్రకటన 1:9). లూకా తన రచనలో పేర్కొన్న "ముఖ్య పీఠం" మనస్తత్వమునకు వ్యతిరేకంగా యేసు మరొక నాయకత్వపు విధానాన్ని అడ్డుకట్టగా ఉంచాడు. నాయ కత్వమును గూర్చి మానవస్థాయి ఆలోచనకు ఇది సహజమైనది (లూకా 11:37-52 మరియు లూకా 22:24-27).

విజయవంతమైన తల్లిదండ్రులుగా తమ్మును తాము ఋజువు పరచుకున్న వారిని యేసు పెద్దలుగా ఆయన సంఘ కుటుంబమును నడిపించుటకు నియమించి నాడు (అపొ. కార్య. 14:23; 20:28-30). పౌలు ముందుగానే చెప్పినట్లుగా, "క్రైస్తవ మత ప్రపంచం"అని పిలువబడుచున్న దానిలోనున్న ఎక్కువ నాయకత్వమును "క్రూరమైన తోడేళ్లు" చేజిక్కించుకొనెను. ప్రభువు సంఘముతో గుర్తింపబడు సంఘాలలో కూడా, తమ్మును తాము బోధకులమని పిలుచుకొనేవారు ముఖ్య పీఠపు నాయక్వతమును నిర్వహిస్తారు; అంటే, "మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా" ఉండే నాయకత్వము (రోమా 16:17,18).

ఉపదేశకులు పనిచేయు పాత్ర ఒకటి ఉంది; అయిననూ, అది సంఘాన్ని నడిపించడం కాదు. "ఉపదేశకుడు" అనే మాటకు తర్జుమా చేయబడిన గ్రీకు పదం కెరుక్స్ (kerux). దీని

అర్థమేమిటంటే చాటించువాడు (herald)-ప్రకటన చేయు వాడు (1 తిమోతి 2:7; 2 తిమోతి 1:11). తిమోతి మరియు తీతు పెద్దలను నియమించ డానికి మరియు సంఘాలను నడిపించడానికి పౌలు అపొస్తలత్వము నుండి శక్తిని పొందినారు. అట్టి శక్తివంతమైన కార్యమునకు యేసు పౌలును నియమించాడు (1 కొరింథీ. 4:14-21; 15:7-11). ఈ ముగ్గురు మనుష్యులు బోధించారు; అయిననూ, సంఘాలపై వారికి శక్తినిచ్చింది అది కాదు. చివరి అపొస్తలుడు చనిపోయినప్పుడు వివిధ సంఘాలపై శక్తితో కూడియున్న అపొస్తలత్వపు గౌరవప్రదమైన కార్యక్రమం చల్లారి పోయింది.

సంఘ నాయకులు ఎప్పుడైతే పీఠములను మరియు బిరుదులను వెదుకుతారో మనం మరొక రకమైన సంఘము కట్టబడుతుందని ఆశించవచ్చు. యేసు తన సంఘమును "ముఖ్య పీఠము" అనే నాయకత్వంతో కట్టలేదు. "తువాలు మరియు పళ్లెం" నాయకత్వపు పాత్రను అంగీకరించుటకు పేతురు అతి కష్టంగా నేర్చు కోవలసిన వాడైయుండెను. యోహాను 13:8; లూకా 22:24, 31-34 చూడండి.

అపొస్తలుల కార్యములు చదివినప్పుడు మన మనస్సులో ఉంచుకోదగిన రెండో ఆలోచన దేవుని రాజ్యమును ప్రకటించినప్పుడు యేసు వాస్తవంగా బోధించిన సందేశ సారాంశము. ఆయన ప్రకటించిన దానిని తెలుసుకోవడం కష్టమేమి కాదు. ఎందుకంటే లూకా మరియు ఇతర సువార్త రచయితలు వాటిని భద్రపరిచారు. మనం అపొస్తలుల కార్యములను చదువుచుండగా ఆయన యొక్క బోధలన్నిటిని మన మనస్సున ఉంచుకోవాల్సిన అవసరత ఉంది మరియు సువార్తలలో పరిచయం చేయబడిన వ్యక్తులను మేము జ్ఞాపకం చేయాలని కోరుతున్నాం. కథా నాయకుడ్ని మరియు విరోధిని, అలాగే వారిని సహకరించేవారిని మనం గ్రహించనంత వరకు ఒక కథను మనం అర్థం చేసుకోలేము.

అపొస్తలుల కార్యములలో యేసు యొక్క రాజరికము క్రింద నున్న దేవుని సువార్తీకరణ కార్యక్రమం సువార్తలలోనే దాని ప్రారంభము కలిగియున్నది. యేసు, తనకు తానే బోధకుడై యుండెను. ఇది ఆయనకు బిరుదు కాదు, ఆయన చేసింది ఇదే. ఆయన ప్రభువు. ఇప్పుడు ఆయన కార్య నిర్వాహకత్వము "అధిపతి మరియు రక్షకుడు"గా ఉన్నది (అపొ. కార్య. 5:31). మనం అపొస్తలుల కార్యముల అధ్యయనము లోనికి వెళ్లక మునుపు, "రక్షణ పొందుచున్నవారిలో" విశ్వాసాన్ని మరియు మారుమనస్సు ను అభివృద్ధిపరచుటకు బోధింపబడిన దానిని గ్రహించునట్లు మనం లూకా సువార్తను పునఃపరిశీలన చేద్దాం (అపొ. కార్య. 2:47). యేసు బోధించిన దేవుని రాజ్యాన్నే అపొస్తలులు కూడా బోధించారు. ఇంకా మోషే ధర్మశాస్త్రపు "గృహ నిర్వాహకత్వం" క్రింద వున్న ఇశ్రాయేలీయులే యేసు శ్రోతలు (గలతీ. 4:1-5). యేసు పరలోకానికి తిరిగి వెళ్లిన తర్వాత, "మోషే ధర్మశాస్త్రమును, ప్రవక్తల గ్రంథములను మరియు కీర్తనలను" నెరవేర్చు నిమిత్తం యెరూషలేములో నున్న అదే యూదులకు అదే రాజ్యమును గూర్చి అపొస్తలులు ప్రకటించారు (లూకా 24:44).

యూదులు మరియు అన్యులు రక్షించబడి క్రీస్తునందు దేవుని సంఘాలుగా పనిచేయుచున్న తర్వాత లూకా సువార్తను మరియు అపొస్తలుల కార్యముల వృత్తాంత ములను లూకా వ్రాసాడు (1 థెస్స. 2:14). "నెరవేరిన కార్యములను గూర్చి" మరియు "ఆరంభము నుండి కన్నులారా చూచి వాక్యసేవకులైనవారు" అప్పగించినఉప దేశములను గూర్చి లూకా వ్రాసాడు (లూకా 1:1, 2). లూకా తన రచనలలో పేరు చేత గుర్తించబడకపోయినప్పటికినీ, ఈ దైవ ప్రేరితమైన చారిత్రాత్మక వృత్తాంతము లను బట్టి అతడు కీర్తిని పొందాడు. ఎందుకంటే అపొ. కార్య. 16:8-10లో ఉన్న "వారు" అను సర్వ నామము "మనము" గా మారిపోవుటను బట్టి, లూకా మొదటిగా పరిచయం చేయబడ్డాడు గనుక అతడే గ్రంథకర్త అయిఉండవచ్చును. పౌలు యొక్క రెండవ సువార్తీకరణ ప్రయాణంలో (missionary journey) ఫిలిప్పీయులకు రాజ్య మును బోధించుటకై ఐరోపాలోనికి పౌలు, సీల మరియు తిమోతి వెళ్లుచుండగా వారితో పాటు లూకా కూడ వెళ్లాడు. అలాగే పౌలు యొక్క మూడవ సువార్తీకరణ ప్రయాణపు ముగింపులో వారు యెరూషలేమునకు కానుకలను తీసుకువెళ్లుచుండగా లూకా వారితో మరల కలిసెను (అపొ. కార్య. 17:1; 20:5). రోమా చెఱసాలలో ఉంచబడిన మొదటిసారి మరియు రెండవసారి పౌలుకు లూకా తోడైయుండెను (అపొ. కార్య. 27:1; కొలొస్స. 4:11; 2 తిమోతి 4:11). లూకా మెలితే ద్వీపానికి సాహస కరమైన సముద్రప్రయాణం చేయడానికి ముందు తన సువార్తను వ్రాసియుండవచ్చు (అపొ. కార్య. 28:1). బహుశ అతడు పౌలు యొక్క మొదటి రెండు-సంవత్సరాల చెరకాలంలో అపొస్తలుల కార్యములను వ్రాసియుంటాడు, ఎందుకంటే అతడు గ్రంథాన్ని ఈ సమాచారంతోనే ముగించాడు (అపొ. కార్య. 28:30,31).

లూకా సువార్తలో నమోదు చేయబడిన దేవుని ఇతర ప్రధాన చర్యలను గూర్చి మన తరువాత పాఠం ఉంటుంది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. పాత నిబంధన విద్యార్థి కోసం మెస్సీయా యొక్క నిజమైన గుర్తింపును దేవుడు ఎలా స్థాపించాడు?
2. యేసు యొక్క పరిచర్య ప్రకటన ఆధారంగా, నేటి ఆధునిక సంఘ భవనంలో ఆయన ప్రసంగించటాన్ని మనం ఎందుకని ఆశించము?
3. బాప్తిస్మమిచ్చు యోహాను క్రీస్తుకుముందు పోవువాడుగా చెప్పిన మూడు అంశాలను పేర్కొనండి.

4. యోహాను తన వర్తమానం సందర్భంలో, "గొడ్డలి చెట్ల వేరున ఉంచబడియున్నది" అని చెప్పిన అతని మాటను మనం ఎలా వ్యాఖ్యానిస్తాం?
5. ఈ పాఠాల వరుసకు అన్వయించబడిన పేరు అపొస్తలుల కార్యముల వృత్తాంతానికి ఒక మంచి వివరణగా ఎలా ఉండవచ్చు?
6. నశించిన దానిని వెదకి రక్షించుట అనే యేసు యొక్క పరిచర్యను కొనసాగించ డానికి ఆయన అపొస్తలులకు ఇచ్చిన ఆజ్ఞలో తాను కట్టిన నేటి ఆధునిక సంఘం కూడా ఎలా ఉందో వివరించండి.
7. యోహాను నిర్వచనం ప్రకారం మారుమనస్సు యొక్క కన్పించే ఫలితం ఏమిటి?
8. లూకా తన సువార్తలో నాయకత్వాన్ని గూర్చి చెప్పిన రెండు ప్రాముఖ్యమైన మనస్త త్వాలను పేర్కొనండి.
9. సంఘాలతో మీకున్న సొంత అనుభవంలో నుండి ఆ రెండు మనస్తత్వాలలో ఏది ఎక్కువ ప్రభావంగలది?
10. ఒక సంఘంలో పెద్దల నియామకం అనేది "ముఖ్య పీటం" అనే మనస్తత్వాన్ని ఎందుకని తప్పకుండా తొలగిస్తుంది?
11. రాజ్యాన్ని గూర్చి యేసు మరియు ఇతరులు ప్రకటించిన దానిని అర్థం చేసుకోవడం ఎందుకని సులభం?
12. అపొస్తలుల కార్యములను చదివే వ్యక్తి సువార్తలయందున్న పాత్రలను, బోధలను మరియు సంఘటనలను గుర్తు పెట్టుకోవడం ఎందుకని చాలా ప్రాముఖ్యమైనది?